**నీ చరణములను:   రాగమ్ :  సరస్వతి  తాళమ్: ఆది**

**పల్లవి**

నీ చరణములను నమ్మితినమ్మ
పతిత పావని భవాని

**అనుపల్లవి**

ఈ భువనములో జీవ రాసులను
శ్రుష్టించి పాలించే జననీ నళిని

**చరణమ్**

జనన మరణ కాల చక్రముతో ఇటు తిరుగుచుండుట నా భాగ్యమా
మార్గ భంధుపై సద్గతి చూపక పంతాలాడుట నీ ధర్మమా
వేద పాఠకులు యోగీశ్వరులు
కనరాని కళ్యణి సదాశివుని రాణి